బాలానగర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి , బీఆర్ఎస్ నాయకులు

ఓల్డ్‌బోయిన్‌పల్లిలో ఆందోళన చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

కేపీహెచ్‌బీ టెంపుల్ బస్టాప్‌లో నిరసన తెలుపుతున్న కార్పొరేటర్లు శ్రీనివాస్‌రావు, శిరీషా, కోఆర్డినేటర్ సతీశ్‌అరోరా, మాజీ కార్పొరేటర్ బాబూరావు, బీఆర్ఎస్ నేతలు

అల్లాపూర్ డివిజన్, గాయత్రినగర్ గాంధీవిగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న కార్పొరేటర్ సబీహాబేగం, బీఆర్ఎస్ శ్రేణులు

కూకట్‌పల్లిలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కార్పొరేటర్ సత్యనారాయణ, బీఆర్ఎస్ నేతలు

మియాపూర్ ఠాణా ఎదుట నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

# సీఎం వ్యాఖ్యలపై భగ్గుమన్న గులాబీ శ్రేణులు

- పలు ప్రాంతాల్లో నిరసన, ఆందోళన, రాస్తారోకో
- సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం
- మహిళా ఎమ్మెల్యేలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్

దుండిగల్,ఆగస్టు 1 : నిండు అసెంబ్లీలో తెలంగాణ ఆడబిడ్డ లైన ఎమ్మెల్యేలు సబితాఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డిలపై సీఎం రేవంత్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలపై బీఆర్ఎస్ శ్రేణు లు భగ్గు మన్నారు. వారి వ్యాఖ్యలను నిరసిస్తూ గురువారం పలు ప్రాంతాల్లో ఆందోళనలు చేపట్టి.. సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ లను దహనం చేశారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, ప్రగ తినగర్‌లోని మూడుకోతుల బొమ్మల చౌరస్తాలో ఉన్న అమరవీ రుల స్థూపం వద్ద సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా సీఎం వెంటనే తన వ్యాఖ్యలను ఉపసం హరించుకొని.. అసెంబ్లీ సాక్షిగా తెలంగాణ ఆడబిడ్డలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, నిజాంపేట్ బీఆర్ఎస్ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్‌తో పాటు పలువురు కార్పొరేటర్లు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

### క్షమాపణ చెప్పాలి..

మియాపూర్ : అసెంబ్లీ సాక్షిగా బీఆర్ఎస్ మహిళా శాసన సభ్యులు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డిలపై సీఎం రేవం త్‌రెడ్డి, మంత్రులు భట్టి విక్రమార్క, శ్రీధర్‌బాబులు చేసిన వ్యాఖ్య లపై గులాబీ శ్రేణులు భగ్గుమన్నారు. ఈ మేరకు వారి వ్యాఖ్య లను నిరసిస్తూ శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ చౌర స్తాలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం దిష్టిబొ మ్మను దహనం చేసే యత్నాన్ని పోలీసులు భగ్నం చేయడంతో మియాపూర్ చౌరస్తాలో రాస్తారోకో చేపట్టారు. వివేకానందనగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి, గచ్చిబౌలి, వివేకానం దనగర్ డివిజన్‌ల మాజీ కా ర్పొరేటర్లు కొమిరిశెట్టి సాయిబాబా, మాధవరం రంగారావు, పార్టీ సీనియర్ నాయకులు పురుషోత్తం యాదవ్‌ల ఆధ్వర్యం లో పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని సీఎం , మంత్రుల వ్యాఖ్యలను నిరసిస్తూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రోజాదేవి, సాయిబాబాలు మాట్లాడుతూ.. శాసనసభ సాక్షిగా మహిళా శాసనసభ్యులపై సీఎం, మంత్రులు అత్యంత అవమానకరంగా చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, వారు భేషరతుగా క్షమాపణ చెప్పా లని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు, మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు. రాస్తారోకో సంద ర్భంగా బీఆర్ఎస్ శ్రేణులను పోలీసులు బలవంతంగా మియా పూర్ ఠాణాకు తరలించారు.

### బాలానగర్‌లో సీఎం దిష్టిబొమ్మ దహనం

బాలానగర్ : అక్కలను నమ్ముకుంటే బతుకు బస్టాండే అని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి లను ఉద్దేశించి సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమా ర్కులు వ్యాఖ్యానించడం పట్ల బీఆర్ఎస్ నేతలు నిరసన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు బాలానగర్ కార్పొ రేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు బాలానగ ర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. సీఎం, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కులు ఎమ్మెల్యేలు సబితా ఇంద్రా రెడ్డి, సునితా లక్ష్మారెడ్డిలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే..ఓల్డ్‌బోయిన్‌పల్లిలో బీఆర్ఎస్ నేతలు ఆందోళన చేపట్టారు. నాయకులు మక్కల నర్సింగ్, డివిజన్ ప్రధాన కార్య దర్శి మేకల హరినాథ్‌లు మాట్లాడుతూ.. అధికారం చేతిలో ఉంది కదా అని ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదని అన్నారు.

### కుత్బుల్లాపూర్‌లో ..

కుత్బుల్లాపూర్ : అసెంబ్లీలో తెలంగాణ ఆడబిడ్డలను కంటతడి పెట్టించిన సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను కుత్బుల్లాపూర్ చింతల్ బస్టాప్ వద్ద బీఆర్ఎస్ మహిళా శ్రేణులు ఊరేగించి దహనం చేశారు. భేషరత్‌గా అసెంబ్లీ సాక్షిగా ఆడబిడ్డలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కొంపల్లి లోని మాజీ ఎంపీపీ సన్న కవితశ్రీశైలంయాదవ్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి సీఎం రేవంత్‌రెడ్డి వాఖ్యలను ఖండించారు. బీఆర్ ఎస్ మహిళా శ్రేణులు పాల్గొన్నారు.

### క్షమాపణ చెప్పకపోతే ఆందోళన ఉధృతం

కేపీహెచ్‌బీ కాలనీ : రాష్ట్ర అసెంబ్లీ సాక్షిగా సీనియర్ మహిళా శాసన సభ్యులపై అత్యంత అవమానకరంగా మాట్లాడిన సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కులు బేషరుతుగా క్షమా పణ చెప్పాలని కేపీహెచ్‌బీ కాలనీ, బాలాజీనగర్ కార్పొరేటర్లు మందడి శ్రీనివాస్‌రావు, పగుడాల శిరీషాబాబురావులు డిమాండ్ చేశారు. సీఎం, డిప్యూటీ సీఎం చేసిన వ్యాఖ్యలను నిర సిస్తూ.. కేపీహెచ్‌బీ కాలనీ టెంపుల్ బస్టాప్‌లో బీఆర్ఎస్ ఆధ్వ ర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో కార్పొరేటర్లు, నియోజ కవర్గం కోఆర్డినేటర్ సతీష్‌అరోరా, మాజీ కార్పొరేటర్ బాబురా వులు పాల్గొన్నారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ... నిండు శాసన సభలో సీఎం, డిప్యూ టీ సీఎంలు మహిళలను కించ పరిచేలా మాట్లాడటం బాధాకరమన్నారు. మహిళా ఎమ్మెల్యేలపై చేసిన వ్యాఖ్యలకు బేషరుతుగా క్షమాపణ చెప్పాలని, లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఆ ర్ఎస్ నేతలు వెంకటేశ్ చౌదరి, పవన్‌కమార్, పాతూరి గోపి, రాజే శ్‌రాయ్, సాయిశ్రీనివాస్, నాగేశ్వర్‌రావు, సుభాష్‌గౌడ్, ఆరోగ్య రెడ్డి, యూనీస్, ముత్యపాగ శ్రీనివాస్, అనిల్‌కుమార్, భాస్కర్ రావు, లక్ష్మీరాజ్యం, భవాని, ధనలక్ష్మి, లలిత, కళ్యాణి, శారద , శివారెడ్డి, వెంకట్‌రెడ్డి, రాంబాబునాయుడు, వెంకట్‌రావు, రంగ మోహన్, రాము, వలవలనాయుడు ఉన్నారు.

- మహిళా లోకాన్ని కించపరిచేలా మాట్లాడిన సీఎం రేవంత్‌రెడ్డి బేషరత్‌గా క్షమాపణ చెప్పాలని కార్పొరేటర్ జూపల్లి సత్యనారా యణ అన్నారు. నిండు అసెంబ్లీ సాక్షిగా సీఎం, డిప్యూటీ సీఎంలు మహిళా ఎమ్మెల్యేలపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ.. కూకట్‌పల్లిలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు సంతోశ్, కార్యదర్శి ప్రభాకర్, ఫయాజ్, జానకి, స్వప్నారెడ్డి, లీలాబాయి, నిర్మలారెడ్డి, జయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

### అల్లాపూర్ డివిజన్‌లో..

అల్లాపూర్,ఆగస్టు1: అసెంబ్లీలో మహిళా ఎమ్మెల్యేల పై అనుచిత వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబీహాబేగం బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి గాయత్రినగర్ గాంధీవిగ్రహం వద్ద నిరసన తెలిపారు.

## చెరువుల సంరక్షణకు చర్యలు

**ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ**



ఇరిగేషన్ అధికారులతో సమీక్షిస్తున్న ఎమ్మెల్యే గాంధీ

మియాపూర్, ఆగస్టు 1 : చెరువుల సంర క్షణతో పాటు ఆహ్లాదానికి నెలవుగా తీర్చిదిద్దా లని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. ప్రధానంగా చెరువుల్లోకి డ్రైనేజీ నీరు చేర కుండా చర్యలు చేపట్టాలని, ప్రత్యేక డైవర్షన్ లతో నాలాల్లోకి మళ్లించాలని సూచించారు. హైదర్‌నగర్, ఆల్విన్ కాలనీ డివిజన్‌ల పరిధి లోని ఆలీ తలాబ్ , భీముని కుంట , కింది కుంట , ఎల్లమ్మ చెరువుల సుందరీకరణపై ఇరిగేషన్ అధికారులతో ఎమ్మెల్యే గాంధీ గురువారం తన నివాసంలో సమీక్షా సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ.. చెరువుల్లో పేరుకుపోతు న్న గుర్రపుడెక్కను తొలగించి దోమల నివా రణకు చర్యలు తీసుకోవాలన్నారు. మురుగు నీటిని నాలాల్లోకి డైవర్షన్ చేసి శుభ్రమైన నీటి తో నిండేలా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే కోరారు. చెరువులన్నింటినీ పూర్తి స్థాయిలో సుందరీకరించి ప్రజలకు ఆహ్లాదాన్నందించే కేంద్రాలుగా తీర్చిదిద్దటమే తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో డీఈ నరేందర్, ఏఈ విశ్వం, తదితరులు పాల్గొ న్నారు.

- ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు చారిత్రక తీర్పును వెలువరించిందని , ఈ తీర్పును స్వాగతిస్తున్నట్లు ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పేర్కొన్నారు. కోర్టు తీర్పును గౌరవిస్తూ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేస్తామని ప్రకటించిన సీఎం రేవంత్‌రెడ్డికి ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు.

## ఆపదలో ఆపన్న హస్తంలా సీఎం సహాయ నిధి

మియాపూర్, ఆగస్టు 1 : సీఎం సహాయ నిధి పథకం ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని ఎమ్మెల్యే అరెక పూడి గాంధీ అన్నారు. తన నిరంతర సేవల ద్వారా పేద ప్రజలకు భరోసాగా నిలుస్తున్నద న్నారు. మాదాపూర్ డివిజన్ గోకుల్ ప్లాట్స్‌కు చెందిన నాగరాజుకు అత్యవసర వైద్య సేవల నిమిత్తం సీఎం సహాయ నిధి ద్వారా రూ. 2 లక్షల ఆర్థిక సాయం నిధుల మంజూరు ప త్రాన్ని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌తో కలిసి ఎమ్మెల్యే గురువారం తన నివాసంలో అందించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ.. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయం గా సీఎం రేవంత్ సర్కారు కృషి చేస్తున్నదన్నా రు.నేతలు రఘునాథ్‌రెడ్డి, చంద్రకాంత్‌రావు, శ్రీనివాస్‌యాదవ్, ప్రసాద్ పాల్గొన్నారు.

## ఇంజినీరింగ్ విద్యార్థినికి లయన్స్ క్లబ్ చేయూత

ఇంజినీరింగ్ విద్యార్థిని మౌనిక రెడ్డికి రూ.30 వేల చెక్కును అందజేస్తున్న లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ విజయ్ కుమార్

మాదాపూర్, ఆగస్టు 1: ఇంజినీరింగ్ విద్యార్థినికి లయన్స్ క్లబ్ చేయూతగా నిలి చిం ది. చందానగర్‌లోని హుడా కాలనీకి చెందిన రంగారెడ్డి కుమార్తె మౌనికరెడ్డి మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో మూడవ సంవత్స రం విద్యను అభ్యసి స్తుంది. విద్యలో రాణిస్తున్న మౌనిక రెడ్డికి గురువారం హుడా కాలనీలోని హోప్ కార్యాలయంలో లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ కొండా విజయ్ కుమార్ చేతుల మీదుగా క్లబ్ సభ్యులతో కలిసి రూ. 30 వేల ను చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... లయన్స్ క్లబ్ ద్వారా గత మూడు సంవత్సరాలుగా మౌనిక రెడ్డికి ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు బసిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి శాంతా భూషన్‌రెడ్డి, ట్రెజరర్ రెడ్డి ప్రవీణ్‌రెడ్డి, మారం వెంకట్, నూకల సందీప్, మారం ప్రసాద్, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

### ఇంటినంబర్ల కేటాయింపు దందాతో నాకు సంబంధం లేదు

**బిల్‌కలెక్టర్ రవీందర్‌రెడ్డి**

దుండిగల్, ఆగస్టు 1: నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, బాచు పల్లి రాజీవ్‌గాంధీనగర్‌లో జరుగుతు న్న ఇంటినంబర్ల కేటాయింపు దం దాతో తనకు ఎటువంటి సంబంధం లేదని బిల్‌కలెక్టర్ రవీందర్‌రెడ్డి స్పష్టం చేశారు. మొత్తం నాలుగేండ్ల పాటు తాను నిజాంపేట్ కార్పొరేషన్‌లో బిల్ కలెక్టర్‌గా పనిచేశానని, సరిపడా అధి కారులు లేకపోవడంతో మొదటి మూ డునెలల పాటు మున్సిపల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా సేవలందించిన మాట వాస్తమేనన్నారు. తాను గత కొంతకా లంగా మున్సిపల్ కార్యాలయంలోనే నేమ్‌కరెక్షన్ విభాగంలో విధులు నిర్వ ర్తిస్తున్నానన్నారు. కాగా.. నిజాంపేట్ కార్పొరేషన్‌లో ఇంటినంబర్ల దందా ... ! పేరిట నమస్తే తెలంగాణ దిన పత్రికలో గతమూడు రోజుల క్రితం ప్రచురితమైన కథనం స్థానికంగా చ ర్చనీయాంశంగా మారింది.ఈ దందా లో పెద్దతలకాయలు ఉన్నాయనే ప్ర చారం సర్వత్రా వినిపిస్తోంది. దీనిపై పూర్తిస్థాయి విచారణ జరపాలని స్థాని కులు కోరుతున్నారు.

### ఉద్యమకారులకు న్యాయం చేయాలి

కేపీహెచ్‌బీ కాలనీ, ఆగస్టు 1 : ప్రజాపాలన అంటే....ప్రజా సమస్య లను పశ్నించిన వారిని అరెస్ట్ చే యడమేనా...?అని కూకట్‌పల్లి నియోజ కవర్గం బీఆర్ఎస్ ఎస్సీ సెల్ విభాగం అధ్యక్షుడు బొట్టు విష్ణు అన్నారు. గురువారం ఆయనను కూకట్‌పల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ... కాం గ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో ఒకటైన తెలంగాణ ఉద్య మకారులకు 250 గజాల స్థలం, పింఛను ఇవ్వాలని కోరడం తప్పా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఉద్య మకారులకు న్యాయం చేయాలని కో రుతూ పోరాడుతున్న నాయకులను అరెస్ట్ చేయడం బాధాకరమన్నారు.

### సుదర్శన్‌నగర్‌లో యువతి ..

కొండాపూర్ : ఇంటి నుంచి బ యటకు వెళ్లిన ఓ యువతి అదృశ్య మైంది. గచ్చిబౌలి పోలీసుల వివరా ల ప్రకారం... సుదర్శన్‌నగర్‌లో ని వాసం ఉండే శ్రీరాములు కుమార్తె సాయి శ్రీవాణి (19) స్థానికంగా మజీద్‌బండలోని లంబస అపార్ట్ మెంట్‌లో పనులకు వెళ్తుంది. జూలై 30న పనికి వెళ్లి.. తిరిగి రాలేదు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## పటిష్టంగా ప్రజాపాలన కేంద్రాలు

- సమస్యలపై వినతులు స్వీకరించి.. పరిష్కారానికి చర్యలు చేపట్టాలి
- ఎప్పటికప్పుడు తనిఖీలు చేపట్టాలి
- పకడ్బందీగా పారిశుధ్య నిర్వహణ
- దోమల నివారణ చర్యలు తీసుకోవాలి
- టెలీ కాన్ఫరెన్స్‌లో జడ్సీ ఉపేందర్‌రెడ్డి

మియాపూర్ , ఆగస్టు 1 : ప్రజా సమస్యలపై వినతులను స్వీకరిం చడంతోపాటు పరిష్కారానికి తగు చర్యలు చేపట్టాలని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి పేర్కొన్నారు. అధికారులకు, ప్రజలకు వారధులుగా ఉండే ప్రజాపాలన కేంద్రాలు పటిష్టమైన పనితీరుతో కొన సాగాలన్నారు. బల్దియా కమిషనర్ అమ్రాపాలి పలు అంశాలపై నిర్వ హించిన టెలీ కాన్ఫరెన్స్ అనంతరం జడ్సీ ఉపేందర్‌రెడ్డి జోన్‌లోని డీసీ లు, ఇంజినీరింగ్ పారిశుధ్యం, ఎంటమాలజీ, ఫుడ్ సెఫ్టీ విభాగం అధి కారులతో గురువారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వార్డుకో ప్రజాపాలన కేంద్రం ఏర్పాటు చేసి నట్లు, ఇవి ఉదయం 10 నుంచి 5 గంటల వరకు పని చేస్తాయని, సమ స్యలపై ప్రజల నుంచి వినతుల స్వీకరణ చేపడుతున్నామన్నారు. వారి వినతులను ఏమాత్రం నిర్లక్ష్యం చేయ వద్దని అధికారులకు సూచించారు. జోన్ వ్యాప్తంగా సినిమా హాల్స్, మాల్స్‌లలో పార్కింగ్, తిను బండారా లపై ఎప్పటికప్పుడు తనిఖీలు చేపట్టా లని సూచించారు. మురికివాడల్లో పారి శుధ్య నిర్వహణను పకడ్బందీగా చేప ట్టాలని, ప్రతి ఇంటికి స్వచ్ఛ్ ఆటో వెళ్లి.. చెత్తను సేకరించేలా, ప్రతి వాణిజ్య దుకాణం ఎదుట డస్ట్ బిన్‌ను ఏర్పాటు చేసుకునేలా పర్యవేక్షణ చేపట్టాలని జడ్సీ ఆదేశించారు. ప్రజా ప్రతినిధులు, స్థానిక ప్రజలు అసోసియేషన్ లను భాగస్వాములను చేస్తూ లేక్‌లలో దోమల నివారణ చర్యలు తీసు కోవాలన్నారు.. ఫాగింగ్‌ను నిర్లక్ష్యం చేయవద్దని, ముందస్తుగా కాలనీ లకు సమాచారం అందించాలని సూచించారు. ప్రతి శుక్రవారం వాలం టీర్లతో కాలనీల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. వర్షాలు తగ్గుముఖం పట్టినందున రహదారులపై ఏర్పడిన గుంతలను తక్షణమే పూడ్చివేయాలని, దెబ్బతిన్న మ్యాన్‌హో ళ్లకు మరమ్మతులు చేపట్టాలని జడ్సీ సూచించారు. ఈ నెల 15లోగా పూర్తిస్థాయిలో జీవీపీలను ఎత్తి వేయాలని, ఇంజినీరింగ్, పారిశుధ్య సిబ్బంది ఎప్పటికపుడు క్షేత్రస్థా యిలో ఉండి పనులను పర్యవేక్షించాలని జడ్సీ అధికారులు ఆదేశిం చారు.

### బాలకార్మికులకు విముక్తి..

కుత్బుల్లాపూర్, ఆగస్టు 1: వెట్టిచాకిరికి గురవుతున్న బాలకా ర్మికులకు మేడ్చల్‌జోన్ స్మైల్ టీం విముక్తిని కల్పించారు. జోన్ పరిధిలో మొత్తం 96 కేసుల వరకు యజమానులపై కేసులు నమోదు చేశారు. చెత్త సేకరించే వీధి పిల్లలను, రోడ్లపై ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద భిక్షాటన చేసే అనాథపిల్లలను, పెద్దపెద్ద అపార్ట్‌మెంట్ల వద్ద పనిచేస్తున్న పిల్లలను గుర్తించి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సహకా రంతో వారిని రక్షించి బాలల రక్షక హోంకు తరలించి వారికి విద్య ను అందిస్తున్నారు. మేడ్చల్ జోన్ అంతటా నిఘా పెట్టిన ఉమెన్ సేఫ్టీ వింగ్ డీసీపీ సృజనా, ఏహెచ్‌టీయూ ఇన్‌స్పెక్టర్ జేమ్స్‌బాబు, స్మైల్‌టీం అధికారి వెంకటగిరి, మేడ్చల్ జోన్ డివిజన్ ఇన్‌చార్జి ఎస్.మల్లేశ్‌గౌడ్, సూరారం,పేట్ బషీరాబాద్, శామీర్‌పేట్ పీఎ స్ల ఇన్‌చార్జి ఎస్ఐ పరుశురాం, తదితరుల నేతృత్వంలో బాల లను రక్షించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు విభాగం అధికారులు తెలిపారు. మేడ్చల్ డివిజన్‌లో 50 కేసులు, పేట్ బషీ రాబాద్ డివిజన్‌లో 46 కేసులు నమోదు చేశామని, ఎవరైనా బాలలు ఇలాంటి వెట్టిచాకిరికి గురైనట్లు కన్పిస్తే 100కు సమా చారం ఇవ్వాలని కోరారు.

### అనుమానాస్పదస్థితిలో వ్యక్తి మృతి

కేపీహెచ్‌బీ కాలనీ, ఆగస్టు 1 : అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన కేపీహెచ్‌బీ కాలనీ పోలీస్ స్టేషన్ పరి ధిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం...వికారా బాద్ జిల్లా, నవాబ్‌పేట మండలం, పుల్లమామిడి గ్రామానికి చెందిన సాయికుమార్ (21) భార్యతో కలిసి హైదర్‌నగర్ రామ్ నరేశ్ నగర్ కాలనీలో నివసిస్తూ...బార్బర్‌గా పనిచేస్తున్నాడు. కాగా...గురువారం ఉదయం ముంబై జాతీయ రహదారిపై సాయి కుమార్ అనుమానాస్పదంగా మృతిచెంది ఉన్నాడు. స్థానికుల స మాచారంమేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

### మహిళ అదృశ్యం

కొండాపూర్: ఇంటి నుంచి బయటకు వెళ్ళిన ఓ మహిళ అ దృశ్యమైంది. చందానగర్ పోలీసుల వివరాల ప్రకారం ... నల్ల గండ్లలోని చర్చి సమీపంలో నివాసం ఉండే వడ్డె నరసమ్మ జూలై 26న బయటకు వెళ్లి.. ఇప్పటివరకు తిరిగి రాలేదు. నరసమ్మ కూతురు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## సుప్రీంకోర్టు తీర్పుపై సంబురాలు

మియాపూర్, ఆగస్టు 1 : మాదిగల చిరకాల కోరిక ఎస్సీ, ఎస్టీ..ఏబీ సీడీ వర్గీకరణకు అనుకులంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును హర్షిస్తూ...ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో ఎస్సీ,ఎస్టీ సంఘాల నేతలు సంబు రాలు చేసుకున్నారు. గురువారం ఎల్లమ్మబండ చౌరస్తాలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. వర్గీక రణ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ప్రసాద్, నిక్నార్, బుల్లెట్ రవి, జాన్, మల్లేశ్, చంద్రయ్య, చెన్నయ్య, శ్రీనివాస్, జగదీశ్, రాజు, సురేశ్, మహేశ్, గిరి, ఆదర్శ్, సాయి, ప్రసాద్, సిద్ధయ్య, కృష్ణ, ఇంత్యాజ్, సుధాకర్, స్టీఫెన్, ప్రభాకర్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

**బీఆర్ఎస్ హర్షం...**

ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు వెలువరించిన తీర్పును స్వాగతిస్తు న్నట్లు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు , ఉద్యమకారుడు మాచర్ల భద్రయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా తీర్పు పట్ల హర్షం వ్యక్తం చేసారు. ఎన్నో ఏండ్ల నుంచి వర్గీకరణ కోసం ఉద్యమాలు నడుస్తున్నాయని , వెనుకబ డిన వర్గాల స్థితి గతులను పరిగణలోకి తీసుకుని సుప్రీం కోర్టు తగు నిర్ణ యాన్ని వెల్లడించడం అత్యంత సంతోషకరమన్నారు.

***మంద కృష్ణమాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం***

కుత్బుల్లాపూర్ : ఎస్సీ వర్గీకరణపై 30 ఏండ్లుగా చేస్తున్న మంద కృష్ణ మాదిగ పోరాటానికి సుప్రీం కోర్టులో అనుకూలంగా తీర్పును ప్రకటిం చడంపై ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. గురువారం సుప్రీం కోర్టులో తీర్పును వెలువరించిన అనంతరం కుత్బుల్లాపూర్‌లో ఎమ్మార్పీఎస్, మాదిగ జర్నలిస్ట్ ఫోరం ఆధ్వర్యంలో సూరారం, కుత్బుల్లాపూర్, జగద్గిరిగుట్ట ప్రాంతాల్లో ఎమ్మార్పీఎస్ వ్యవ స్థాపకులు మంద కృష్ణమాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ కళామండలి అధ్యక్షుడు అశోక్‌మాదిగ, మాదిగ జర్నలిస్టు ఫోరం జాతీయ నాయకులు డప్పు రామస్వామి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల బాబు, జిల్లాకన్వీ నర్ వెంకట్, ఎంఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు తోకల చిరంజీవి, ఎమ్మా ర్పీఎస్ నాయకులు మేకల నగేశ్, మహేశ్వరి, జానయ్య, మహేశ్, నర్సిం హులు తదితరులు పాల్గొన్నారు.

### అనుమానాస్పదస్థితిలో బాలిక మృతి

కుత్బుల్లాపూర్, ఆగస్టు 1 : ట్యూష న్‌కు వెళ్లిన బాలిక అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. ఎస్ఐ సురేందర్ రెడ్డి వివరాల ప్రకారం... జీడిమెట్లలో ని పైపులైన్‌రోడ్డుమార్గంలో ఉన్న శాట్ లైట్ టౌన్‌షిప్‌లో నివాసం ఉంటున్న ఎం.ఎలాంగోవన్ కూతురు రియాప్రి యంవద(13) తొమ్మిదవ తరగతి చ దువుతుంది. స్కూల్ నుండి ఇంటికి వచ్చాక అదే టౌన్‌షిప్‌లోనే ట్యూష న్‌కు వెళ్తుంటుంది. బుధవారం సాయంత్రం ట్యూషన్‌కు వెళ్లి తమ ఫ్లాట్‌కు వెళ్తుండగా.. పెన్ను మరిచిపో యిందని తిరిగి ట్యూషన్‌లోకి వెళ్లింది. సోదరుడు ఒక్కడే రూంకు వెళ్లాడు. ఆలస్యమైన కూతురు రాక పోవడంతో తండ్రి ట్యూషన్ టీచర్‌కు ఫోన్ చేయగా ఇక్కడి నుంచి వెళ్లిందని సమాధానం ఇచ్చింది. వెతుకుతుం డగా సీ బ్లాక్ బిల్డింగ్ పక్కన ఖాళీ స్థలంలో కనిపించింది. వెంటనే ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు అక్కడి వై ద్యులు నిర్ధారించారు.